ఈనాడు
ఎన్ఆర్ఐ

# డాలస్‌లో గాంధీ జయంతి వేడుకలు



డాలస్: గాంధీ మెమోరియల్ ప్లాజాలో గాంధీకి నివాళులు అర్పిస్తున్న ఎంజీఎంఎన్‌టీ చైర్మన్ ప్రసాద్ తోటకూర, కార్యదర్శి రావ్ కల్వల తదితరులు

డాలస్: అమెరికాలోని డాలస్ నగరంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గాంధీ మెమోరియల్ ప్లాజాలో ఉత్తర టెక్సాస్ మహాత్మా గాంధీ స్మారక సంస్థ (ఎంజీఎంఎన్‌టీ) ఆధ్వర్యంలో ఇవి కొనసాగాయి. కార్యక్రమాలకు భారీగా ప్రజలు తరలిరావడంపై ఎంజీఎంఎన్‌టీ కార్యదర్శి రావ్ కల్వల సంతోషం వ్యక్తంచేశారు. గాంధీ జయంతిని అమెరికాలో ఘనంగా నిర్వహించడం గర్వంగా ఉందని ఎంజీఎంఎన్‌టీ ఛైర్మన్ ప్రసాద్ తోటకూర వ్యాఖ్యానించారు.





